# అస్మదాంధ్రభాషాభిమానం


*Durga Prasad Varanasi*



This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here


ఉదయంబిది శుభోదయంబిది

అద్భుతంబౌ అభ్యుదయంబిది

మన మాతపై,  మన భాషపై

మన జాతికై,  మన మంచికై

అభిమతంబును జూపెడాంధ్రసోదరులార !

భావాలు పలికేటి భ్రాతలుండంగ

భవ్యంబు తలచేటి భవ్యులుండంగ

మన జాతికీ జగతి కొరతేలనయ్యా ?
మన భాష క్షీణించు తలపేలనయ్యా ?

దివ్యంబు మన భాష,  సవ్యంబు మన జాతి

నవ్య రీతులనందు ప్రభవించు నవి యెల్ల

భీతి నొందకురా నా తెలుగు భ్రాతా !
ప్రీతి జూచేనురా తెలుగు సంధాత !

సూర్యచంద్రులపగిది సుప్రభాతమువోలె

సుస్వరాభూష భాషయౌ మన తెలుగు

గతియించ బోదురా,  శృతులందు నిలుచురా

వాణీమణిగనిల వసియించ నెంచురా

తదాస్థు !

Post your comments on this article

TELUGU LITERARY AND CULTURAL ASSOCIATION * NY * NJ * CT *